క్లుప్తంగా

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు గీత

హాలియా: స్థానిక టైం స్కూల్ విద్యార్థిని గీత రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి ఆదివారం తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న అండర్– 14 రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ మంద నరేందర్‌రెడ్డి, పీఈటీలు చంద్రశేఖర్, పరమేష్, శ్రవణ్, ఉపాధ్యాయులు అభినందించారు.

దసరా ఉత్సవాల జెండా ఆవిష్కరణ



ఎన్‌ఎస్‌పీ క్యాంపులో పూజలు నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ నిర్వాహకులు

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ క్యాంపులో 25వ దసరా ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా ఆదివారం మిర్యాలగూడ హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు యడవల్లి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రేపాల పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ ఈనెల 24న విజయదశమి రోజున జమ్మి పూజ, క్రాకర్ షో, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, అధ్యక్షుడు శ్రీనివాస్, ఉత్సవ సమితి సభ్యులు గాయం ఉపేందర్‌రెడ్డి, సాధినేని శ్రీనివాస్‌రావు, అన్నభీమోజు నాగార్జునాచారి, రతన్‌సింగ్‌నాయక్, చిల్లంచర్ల అభి, దొండపాటి వెంకట్‌రెడ్డి, తిరునగరు శ్రవణ్, సంతోష్‌రెడ్డి, ఉమాకర్‌రెడ్డి, గంజి సుధాకర్, రాంకుమార్, లక్ష్మారెడ్డి, రవి, శ్రీనివాస్, దేగవీటి, నిరంజన్, నరేందర్‌రెడ్డి, శేఖర్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ప్రవళిక కుటుంబాన్ని ఆదుకోవాలి



కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న స్వేరో సభ్యులు

దేవరకొండ: ఆత్మహత్యకు పాల్పడిన గ్రూప్–2 అభ్యర్థిని ప్రవళిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నరేశ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం రాత్రి దేవరకొండ పట్టణంలోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రవల్లికకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవల్లిక ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, మోతీలాల్, శివ, బాలు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అధికారులపై ఎస్‌ఎఫ్‌ఐ పోరాటం



మాట్లాడుతున్న ఖమ్మంపాటి శంకర్

మిర్యాలగూడ అర్బన్: జిల్లాలోని అవినీతి అధికారులపై ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు చేస్తామని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శారద, కాంట్రాక్ట్ టీచర్ పుష్పలతలు నిరుపేద విద్యార్థిని సీటును తుంగతుర్తి నుంచి మార్చడానికి డబ్బులు డిమాండ్ చేశారన్నారు. ఈవిషయాన్ని గిరిజన గురుకుల కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి విచారణ చేపట్టి వారిని సస్పెండ్ చేశారన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ నాయకులు కుర్ర సైదానాయక్, నాయకులు వీరన్న, జగన్, శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా స్వామినాయక్ దరఖాస్తు



దరఖాస్తు పత్రాన్ని అందిస్తున్న స్వామినాయక్

పెద్దవూర : వైఎస్సార్ తెలంగాణ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు రమావత్ స్వామినాయక్ దరఖాస్తు చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని లోటస్ పాండ్ వైఎస్సార్ టీపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ అధికార ప్రతినిధి నీలం రమేశ్‌కు దరఖాస్తు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో పనిచేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం

- శ్రీబాలత్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

దేవీశరన్నరాత్రి ఉత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దుర్గామాత ఆలయాల్లో అమ్మవారికి పంచామృత అభిషేకం, అష్టోత్తర నామ, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరీదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



చింతపల్లిలో అమ్మవారి విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడలోని రెడ్డికాలనీలో శ్రీకనకదుర్గ అమ్మవారి ఊరేగింపులో కళాకారులు



మిర్యాలగూడ టౌన్: ముత్తిరెడ్డికుంటకు అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువస్తున్న మహిళలు



పెద్దవూర: ఊట్లపల్లిలో పూజలు చేస్తున్న విగ్రహ దాత బాల్‌రెడ్డి దంపతులు



అడవిదేవులపల్లి : పూజలు నిర్వహిస్తున్న మహిళలు



కొండమల్లేపల్లి : పూజల్లో పాల్గొన్న భక్తులు



త్రిపురారంలో దుర్గా దేవికి ప్రత్యేక పూజలు చేస్తున్న సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి

వాహనాల తనిఖీల్లో నగదు స్వాధీనం

దేవరకొండ: ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఆదివారం దేవరకొండ పోలీస్‌స్టేషన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా వేర్వేరు వాహనాల్లో రూ.2.94లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ నాగభూషణ్‌రావు తెలిపారు.

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి పోలీస్‌స్టేషన్ చెక్ పాయింట్ వద్ద ఆదివారం నిర్వహించిన తనిఖీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా బెస్తవారిపేటకు చెందిన సంకుల శ్రీకాంత్ హైదరాబాద్‌కు వెళ్తుండగా అతని వద్ద రూ.63,500 పట్టుకున్నారు.

చింతపల్లి: మండల పరిధిలోని నసర్లపల్లి వద్ద ఆదివారం వాహనాల తనిఖీలో ఇద్దరు వ్యక్తుల నుంచి రూ.1,24,500లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సతీష్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నుంచి మల్లేపల్లికి వస్తున్న వ్యక్తి నుంచి రూ.57వేలు, మరో వ్యక్తి నుంచి రూ.67.500 స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

నాగార్జునసాగర్: తెలంగాణ– ఆంధ్రా సరిహద్దు చెక్‌పోస్టు వద్ద ఆదివారం పోలీసుల తనిఖీల్లో రూ.1,44,300నగదు పట్టుబడింది. మాచర్లకు చెందిన నరసింహారావు యాక్టీవాలో సీటు కింద నగదు పెట్టుకుని తీసుకవెళ్తుండగా పట్టుకున్నారు. ఈ నగదును సీజ్ చేసినట్లు విజయపురిటౌన్ ఎస్ఐ సంపత్ గౌడ్ తెలిపారు. అదేవిధంగా హిల్‌కాలనీలో గల వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్టు వద్ద రూ.4,28,600నగదును స్పెషల్‌స్క్వాడ్‌కు చెందిన పోలీసులు పట్టుకున్నారు.



తెలంగాణ - ఆంధ్రా సరిహద్దు చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండల కేంద్రంలో ఆదివారం ఎక్సైజ్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం వైన్ షాపులను తనిఖీ చేశారు. తిరుమలగిరి మండలంలో బెల్ట్ షాపులు నడుస్తున్నాయంటూ ఫిర్యాదులు రావడంతో ఈ దుకాణాలకు సరఫరా చేసే కౌంటర్‌ను మూసివేశారు. తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్ఐ రేఖ, ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు ఉన్నారు.

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలో ఎస్ఐ వీరబాబు ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టిన తనిఖీల్లో గుర్రంపోడు మండలం మైలపురం గ్రామానికి చెందిన యాదయ్య కొండమల్లేపల్లి నుంచి అక్రమంగా లిక్కర్‌ను తరలిస్తుండగా పట్టుకున్నారు. అదేవిధంగా మండలంలోని సాగర్ రోడ్డులో బెల్టు షాపు నిర్వహిస్తున్న మల్లిఖార్జున్ నుంచి సుమారు రూ.25,800 విలువ చేసే లిక్కర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఆంగోతుతండాకు చెందిన ఆగోంతు హరిచంద్, ఆంగోతు తావుర్యా ఒక్కొక్కరు పది లీటర్ల చొప్పున 20 లీటర్ల నాటు సారాను తరలిస్తుండగా పట్టుకున్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. తనిఖీల్లో ఏఎస్ఐ ఆంజనేయులు, కానిస్టేబుల్ రాము పాల్గొన్నారు.



పట్టుబడిన మద్యం బాటిళ్లు

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలో ఎస్ఐ వీరబాబు ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టిన తనిఖీల్లో గుర్రంపోడు మండలం మైలపురం గ్రామానికి చెందిన కె.యాదయ్య కొండమల్లేపల్లి నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నారు. సాగర్ రోడ్డులో బెల్టుషాపు నిర్వహిస్తున్న మల్లిఖార్జున్ నుంచి సుమారు రూ.25,800 విలువ చేసే లిక్కర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఆంగోతుతండాకు చెందిన ఆగోంతు హరిచంద్, ఆంగోతు తావుర్యా ఒక్కొక్కరు పది లీటర్ల చొప్పున 20 లీటర్ల నాటు సారాను తరలిస్తుండగా పట్టుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

బీజేపీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం



అప్పలమ్మగూడెంలో ప్రచారం చేస్తున్న నాయకులు

త్రిపురారం : బీజేపీ ప్రభుత్వ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం ఉంటుందని నాగార్జున సాగర్ నియోజక వర్గ బీజేపీ ఇన్‌చార్జ్ డాక్టర్ రవికుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని అప్పలమ్మగూడెం, రూప్ల తండా, లోక్యా తండా గ్రామాల్లో కేంద్రంలోని ప్రధాని మోదీ ప్రభుత్వం అందజేస్తున్న అభివృద్ధి ప్రజా సంక్షేమ పథకాలపై కరపత్రాలు పంచుతూ ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రవి కుమార్ నాయక్ మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల అభివృద్ధి బీజేపీ పార్టీకే సాధ్యమన్నారు. సాగర్ నియోజకవర్గంలో కొన్ని పార్టీలు డబ్బుల మూటలతో గెలవాలని చూస్తున్నాయని అలాంటి పార్టీలకు వచ్చే ఎన్నికల్లో ఓటర్లు తగిన బుద్ధి చెప్పాలన్నారు. అంతకు ముందు తండాలకు వచ్చి రవి నాయక్‌కు మహిళలు పూలు చల్లుతూ మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మేదరి సైదులు, సేనావత్ వెంకట్, గోవింద్ నాయక్, మహేష్, కిరణ్, కొటేశ్ తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి



మిర్యాలగూడలో అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు



దేవరకొండలో అబ్దుల్ కలాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సభ్యులు

మిర్యాలగూడ టౌన్ : నేటి యువత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆదర్శప్రాయుడని, ఆయనను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ క్యాంపులోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మాజీ రాష్ట్ర పతి అబ్దుల్ కలాం జయంతిని వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అధునీక ప్రపంచానికి అందించి భారత దేశానికి ఖ్యాతిని చాటిచెప్పిన మహనీయుడన్నారు. దేశాభివద్ధిలో యువత భాగస్వామి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కలాం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు జయరాజు, శ్రీనివాస్, శ్రీనివాస్, సుధాకర్, వెంకటయ్య, భాస్కర్, కోటేష్, తతతరాం నరేష్, రాంబాబు, వినోద్, సందీఫ్, తిరుపతయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

దేవరకొండ : మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం 93వ జయంతి వేడుకలను ఆదివారం దేవరకొండ పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి అంకం చంద్రమౌళి అబుద్దీల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం దేశ ఖ్యాతిని పెంపొందించారని ఆయన సేవలను కొనియాడారు. నేటి యువత అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పంగునూరి లింగయ్య, పాండరయ్య, వీరయ్య, వనం బుచ్చయ్య పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం

గుర్రంపోడు: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పార్టీ రాష్ట్ర నాయకుడు కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారెంటీ హామీలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి రంగినేని నర్సింహారావు, పార్టీ మండల అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ నూదిని జగదీశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కుప్ప రాములు, చనమల్ల జగదీశ్వర్‌రెడ్డి, రాధాకృష్ణ పంతులు, కంసాని లక్ష్మారెడ్డి, వడ్డగోని యాదగిరి గౌడ్ గుత్తా తిరుమల్‌రెడ్డి, గట్టుపల్లి మణిపాల్ రెడ్డి, మరెడ్డి లక్ష్మారెడ్డి, శేషయ్య పాల్గొన్నారు.



కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జయవీర్‌రెడ్డి

తూర్పుపల్లిని మండలం చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

దేవరకొండ : మండల పరిధిలోని తూర్పుపల్లి గ్రామ పంచాయతీని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని మండల సాధన సమితి నాయకులు నూనె సురేశ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇద్దంపల్లి, జిల్లేపల్లి, పద్మట్‌పల్లి, కొమ్మేపల్లి, కర్నాటిపల్లి, వెంకట్‌తండా, సపావట్‌తండా, పాత్లావత్‌తండా(టీ) ,(పి), ఎల్లారెడ్డిబావి, గొట్టిముక్కల, బద్యానాయక్‌తండా, డిండి మండలం కందకూరు, రామాంతపూర్, వావిల్‌కోల్, రుద్రాయిగూడెం, బ్రాహ్మణ పల్లి, ఎర్రగుంటపల్లి, శాంతిగూడెం గ్రామాలను కలుపుతూ తూర్పుపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అంతయ్య, కొండల్, శ్రీకాంత్, శివ, కిరణ్, ప్రశాంత్, అబ్బయ్య, అంజయ్య, తదితరులున్నారు.

బీఆర్‌ఎస్ మేనిఫెస్టోపై హర్షం



మిర్యాలగూడ : బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకుంటున్న బీఆర్‌ఎస్ నాయకులు



కొండమల్లేపల్లి : బాణాసంచా కాల్చుతున్న నాయకులు

వేములపల్లి: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్‌ఎస్ అధినేత సీఎం కేసీఆర్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేయడం పట్ల వేములపల్లి మండల కేంద్రంలో ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పార్టీ మేనిఫెస్టో రూపొందించారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, మార్కెట్ డైరెక్టర్లు కట్టా మల్లేష్‌గౌడ్, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, ఇరుగు వెంకటయ్య, పేరాల కృపాకర్‌రావు, శంకర్, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, గౌరు శ్రీను, తిరుమలేష్, శంకర్‌రెడ్డి, కల్లు శ్రీను పాల్గొన్నారు.

హాలియా: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను విడుదల చేయడం పట్ల ఆ పార్టీ నాయకులు ఆదివారం హాలియా పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి యనమల సత్యం, పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, నాయకులు చేగొండి కృష్ణ యాదవ్, యూత్ అధ్యక్షుడు సైదాచారి, రావెల చెన్నయ్య, కోరేపాక మారయ్య, మాతంగి కాశయ్య, అన్వర్, రెడ్డిపల్లి జానకిరాములు, రాయనబోయిన రామలింగయ్య, యడవెల్లి నాగరాజు, నగేష్, గార్లపాటి యల్లయ్య, అఖిల్, లక్ష్మణ్, నరేష్, మస్తాన్, శ్రీను తదితరులు ఉన్నారు.

మిర్యాలగూడ : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సీఎం కేసీఆర్ బీఆర్‌ఎస్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేయడంపై ఆదివారం పట్టణంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ మాట్లాడారు. ఎమ్మెల్యే తనయుడు నల్లమోతు చైతన్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, నాయకులు పెద్ది శ్రీనివాస్‌గౌడ్, సైదిరెడ్డి, గోవిందరెడ్డి, బాసాని గిరి, కోటేశ్వర్‌రావు, మదార్‌బాబా, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మాడుగులపల్లి : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్‌ఎస్ అధినేత సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోపై మండల కేంద్రంలో ఆదివారం ఆ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మోసినల్ అలీ, కుక్కడం సర్పంచ్ గోవిందరెడ్డి, వేములపల్లి పీఏసీఎస్ చైర్మన్ రాములుగౌడ్, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏడుకొండలు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: బీఆర్‌ఎస్ మేనిఫెస్టో విడుదల చేయడం పట్ల ఆదివారం కొండమల్లేపల్లిలో ఆ పార్టీ మండల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల శ్రీనివాస్‌యాదవ్, కుంభంశ్రీనివాస్‌గౌడ్, రమావత్ దస్రూనాయక్, ఎలిమినేటి సాయి, నేనావత్ పాండు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారంటీ హామీలపై ప్రచారం




హిల్‌కాలనీలో ఇంటింటి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

నాగార్జునసాగర్ : అభయహస్తం కరపత్రంతో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఒక అవకాశం ఇవ్వాలని, కాంగ్రెస్ గ్యారంటీ కార్డు అంటూ పేర్కొన్న కరపత్రాలను పంచుతూ ఆదివారం నందికొండలోని హిల్‌కాలనీలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహాలక్ష్మీ, రైతు భరోసా, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, యువవికాసం చేయూత అంటూ పథకాలను చెబుతూ తిరిగారు. ఈ ప్రచారంలో శంకరయ్య, రంగారెడ్డి, ఉంగరాల శ్రీను, రామకృష్ణారెడ్డి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రజక అభ్యర్థులను గెలిపించుకోవాలి

నల్లగొండ టూటౌన్ : ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీచేస్తున్న రజక కులస్తులను గెలిపించుకోవాలని చాకలి ఐలమ్మ భవనం అధ్యక్షుడు ఆమంచి అంజయ్య కోరారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని రజక సంక్షేమ భవన్‌లో రజక సంఘాల సమన్వయ సమితి, ఐలమ్మ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. షాద్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో పోటీచేస్తున్న రజక అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతిఒక్కరు ప్రచారం చేయాలని కోరారు. ఈ సమావేశంలో చిక్కుల రాములు, చిలకరాజు చెన్నయ్య, వెంకటేశ్వర్లు, సతీష్, సత్తయ్య, నగేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వారధి కట్టేనా.. వ్యథ తీరేనా?



కేశవాపురం-చెరువుపల్లి మధ్యన ఉన్న వాగు

మాడుగులపల్లి : మండలంలోని కేశవాపురం-చెరువుపల్లి మధ్య వాగుపై వంతెన నిర్మించకపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాగు మధ్యలో గూనలు వేసి ఇరువైపులా పోసిన అప్రోచ్ రోడ్డు గతంలో కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా కొట్టుకుపోయింది. దాంతో కన్నెకల్లు, మాచినపల్లి, నారాయణపురం గ్రామాలకు చెందిన వారు చెరువుపల్లి మీదుగా మండల కేంద్రానికి రావాలంటే నానా అవస్థలు పడుతున్నారు. భారీ వర్షాలు వచ్చినప్పుడు ప్రయాణానికి వీల్లేకుండా పోవడంతో వాహనదారులు, రైతులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్తున్నారు. ఏండ్లుగా వంతెన నిర్మిస్తామని పాలకులు హామీ ఇస్తున్నారే తప్పా ఆచరణలో చూపడం లేదు. ఈ వంతెన నిర్మిస్తే ఐదు గ్రామాల ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుంది. ప్రజాప్రతినిధులు స్పందించి వంతెన నిర్మాణంపై దృష్టి పెట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

త్రిపురారం: త్రిపురారం మండలంలోని పెద్ద దేవులపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002–2003 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా చిన్న నాటి మధుర స్మృతులను తలుచుకొని ఆనందంగా గడిపారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ప్రస్తుతం చేస్తున్న వృత్తి , సాధక బాధకాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆనాటి, ఈనాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గడ్డం వెంకట్ రెడ్డి, రవి నాయక్, లావురి వెంకన్న, మోహన్, పూర్వ విద్యార్థులు ఇరిగి శ్రీను, కొల్ల సైదులు, చలికంటి సత్యనారాయణ, సింగం శ్రీనివాస్, రవి, మైబూపాష, కందుకూరి శైలజ, సంధ్య, జిల్లా నగేష్, నాగరాజు, మహేష్, రవి పాల్గొన్నారు.